టెన్త్ విద్యార్థులకు ఆల్ ది బెస్ట్

ఇందిరానగర్ పాఠశాలలో హాల్‌టికెట్ నెంబర్లు వేస్తున్న ఉపాధ్యాయులు, సిబ్బంది

- నేటి నుంచే పది పరీక్షలు
- జిల్లా వ్యాప్తంగా 79 పరీక్షా కేంద్రాలు
- పరీక్ష రాయనున్న 14,124 మంది విద్యార్థులు
- ఉదయం 9:35 గంటల వరకు విద్యార్థులకు అనుమతి
- "ఆల్ ది బెస్ట్" చెప్పిన మాజీ మంత్రి హరీశ్‌రావు

సిద్దిపేట అర్బన్, మార్చి 20 : జిల్లా వ్యాప్తంగా శుక్రవారం నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు జరగనుండగా.. 9.35 వరకు విద్యార్థులను అనుమతిస్తారు. 9.35 గంటల తర్వాత వచ్చే విద్యార్థులను అనుమతించ మని అధికారులు తెలిపారు. టెన్త్ పరీక్షల నిర్వ హణకు జిల్లా వ్యాప్తంగా 79 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇందులో 74 ప్రభుత్వ విద్యాసంస్థలు ఉండగా.. 5 ప్రైవేట్ పాఠశాల లు ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా 14,124 మంది విద్యార్థులు పరీక్ష రాయనుండగా.. ఇందులో 7,124 మంది బాలురు, ఏడువేల మంది బాలికలు ఉన్నారు. 14 మంది ప్రైవేట్ విద్యార్థులు, 1,763 ఒకేషనల్ విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. పరీక్షల నిర్వ హణ సజావుగా సాగేందుకు 79 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 79 డిపార్ట్‌మెంటల్ అధి కారులు, నాలుగు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందా లు, ఏడుగురు రూట్ ఆఫీసర్లను అధికారులు నియమించారు. జిల్లాలో ఎలాంటి సమస్యా త్మక పరీక్షా కేంద్రాలు లేవని, మొదటిసారిగా విద్యార్థులకు 24 పేజీల బుక్‌లెట్ అందించను న్నట్లు, ఆ పేజీల్లోనే విద్యార్థులు సమాధా నాలు రాయాలని అధికారులు వెల్లడించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాల నిఘా లోనే ప్రశ్నాపత్రాల బండిల్‌ను తెరవనున్నట్లు తెలిపారు. ప్రశ్నాపత్రాలపై క్యూఆర్ కోడ్ ముద్రించనున్నట్లు తెలిపారు.

"ఆల్ ది బెస్ట్" చెప్పిన హరీశ్‌రావు

నేటి నుంచి ప్రారంభమయ్యే టెన్త్ పరీక్షలు రాస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు శుభాశీస్సులు

తెలిపారు. జిల్లా లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆశిస్తు న్నట్లు తెలిపారు. సిద్దిపేట నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠ శాలల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించామని, ఇందుకు విద్యాశాఖ యంత్రాంగంతో కలిసి సమీక్ష నిర్వహించి, అన్ని వసతులు కలిపించా మన్నారు. మీరు కష్టపడి చదివారు.. మీ కష్టం వృథా కాదు.. మీ భవిష్యత్ పునాది పదో తర గతే అని.. ఇష్టపడి ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని విద్యార్థులను ఉద్దేశించి హరీశ్ రావు అన్నారు. సిద్దిపేట నియోజకవర్గంలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షిం చారు. మీ అమ్మా నాన్నల ఆశయాలు నెరవే రుస్తారని ఆశిస్తున్నానని, మీరు విజేతలుగా నిలువాలని ఆశీర్వదిస్తూ తాను ఉత్తరాలు పంపించడంతో పాటు టెలీ కాన్ఫరెన్స్ నిర్వ హించినట్లు తెలిపారు. ఇందుకు విద్యార్థులకు తల్లిదండ్రుల నుంచి విశేష స్పందన రావడం ఆనందాన్ని కలిగించిందన్నారు. రోజూ ప్రత్యేక తరగతులు నిర్వహించి అల్పాహారం ఏర్పాటు చేయించడంతో పాటు డిజిటల్ కంటెంట్స్ బుక్స్ పంపించినట్లు తెలిపారు. గత రెండేండ్లలో ఉత్తీర్ణతలోనూ, ట్రిపుల్ ఐటీ సీట్లు సాధించడంలోనూ జిల్లా అగ్రస్థానంలో నిలిచిందని గుర్తు చేశారు.

బెజ్జంకికి చేరుకున్న మహాపాదయాత్ర

కోరుకంటి చందర్‌కు స్వాగతం పలుకు తున్న బెజ్జంకి మండల నాయకులు

బెజ్జంకి, మార్చి 20: కాళేశ్వరం నీళ్లు అందించాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ చేపట్టిన మహాపాదయాత్ర గురువారం మండలానికి చేరుకుంది. బెజ్జంకి క్రాసింగ్ రోడ్డు వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సాగు నీళ్ల కోసం రాష్ట్రంలో ఉద్యమం చేపట్టే పరిస్థితి రావడం బాధాకర మన్నారు. రాష్ట్రంలో వేల ఎకరాల్లో పంటలు ఎండుతున్నా రాష్ట్ర ప్రభుత్వానికి చీమకుట్టి నట్లు కూడా లేదన్నారు. బీఆర్ఎస్ అధికా రంలో ఉండగా రైతులు సాగు చేసిన పంటలు ఎండిపోకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకొని రైతులను కాపాడిందని గుర్తుచేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండ లాధ్యక్షుడు పాకాల మహిపాల్‌రెడ్డి, నాయ కులు లింగాల లక్ష్మణ్, కనగండ్ల తిరుపతి, ఎలుక దేవయ్య, ఏల శేఖర్‌బాబు, టేకు తిరు పతి పాల్గొన్నారు.

శనిగరంలో కోరుకంటికి ఘనస్వాగతం

కోహెడ మార్చి 20: రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చాందర్‌కు బుధ వారం మండలంలోని శనిగరం రాజీవ్ రహ దారిపై బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి, మండల అధ్యక్షుడు పెరుగు నరేంద ర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కర్ర భిక్షపతి, అబ్దుల్ రహీం, గవ్వ వంశీధర్‌రెడ్డి, తిప్పారపు శ్రీకాంత్, పొన్నాల లక్ష్మణ్, సుతారి కనుకయ్య, సంది శ్రీనివాస్‌రెడ్డి, పిల్లి సంపత్, గొంటి లక్ష్మణ్, కడవ శంకరయ్య, సత్యభాన్‌సింగ్, అంతటి రాజు, మైదం నర్సయ్య, గుగ్గిల్ల కార్తిక్, దర్శనాల రవి, సిరి కొండ సురేశ్, మాటం వీరం, ఆరెపల్లి వెంకన్న, లింగంపల్లి కిషన్, నిషాని రాకేశ్ పాల్గొన్నారు.

అమరేందర్‌రెడ్డి పోరాటం చిరస్మరణీయం

అక్కన్నపేట, మార్చి 20: బీఆర్ఎస్ సీని యర్ నాయకుడు, తెలంగాణ ఉద్యమకా రుడు ఎడమల అమరేందర్‌రెడ్డి పోరాటం చిరస్మరణీయమని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లింగాల సాయన్న, రామవరం మాజీ ఎంపీటీసీ లింగాల శ్రీనివాస్ కొనియాడారు. గురువారం మండలంలోని రామవరంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో అమరేందర్‌రెడ్డి 61వ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిం చారు. కుటుంబ సభ్యులతో పాటు బీఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, నాయకులు అంజయ్య, ప్రతాప్‌రెడ్డి, గంగా ధర్, నర్సింహులు, ప్రవీణ్, చంద్రయ్య, కరు ణాకర్; సత్తయ్య, పరశురాములు, శ్రీనాథ్, సారయ్య, బాలయ్య పాల్గొన్నారు.

పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రం ప్రారంభం

బెజ్జంకిలో పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న చైర్మన్లు

బెజ్జంకి, మార్చి 20: మండల కేంద్రం లోని మార్కెట్‌యార్డులో ఏర్పాటు చేసిన పొద్దు తిరుగుడు విత్తనాల కొనుగోలు కేంద్రాన్ని సింగిల్ విండో చైర్మన్ తన్నీరు శర త్‌రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ తన్నీరు శర త్‌రావుతో కలిసి గురువారం ప్రారంభిం చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకో వాలని రైతులకు సూచించారు. వైస్ చైర్మ న్లు బండి రమేశ్, చిలువేరు శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కార్యదర్శి వెంకటయ్య, సీఈవో శ్రీనివాస్, డైరెక్టర్లు భూమయ్య, మల్లేశం, సంతోష్, కుమార్, పోచయ్య, రాజు, తిరుప తిరెడ్డి, రాజేశం, రైతులు, నాయకులు రత్నా కర్‌రెడ్డి, దామోదర్ పాల్గొన్నారు.

బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

అక్కన్నపేట, మార్చి 20: ఖాతాదారులు బ్యాంకు సేవలతో పాటు బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ గ్రామీణ బ్యాంకు రీజినల్ మేనేజర్ బాల నాగు అన్నారు. గురువారం మండల కేంద్రం లోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మృతిచెందిన ఖాతాదారుల కుటుంబ సభ్యు లకు బీమా ద్వారా వచ్చిన రూ. 30 లక్షల ప్రమాద బీమా చెక్కులను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ...మండలంలోని పంతుల్‌తండాకు చెందిన భూక్యా శివలాల్ విద్యుత్ షాక్, కరం టోతు కవిత బస్సు ప్రమాదంలో చనిపో యారన్నారు. ఇద్దరికి తమ బ్యాంకులో ఖాతాలు కలిగి ఉండటంతో పాటు ప్రమాద బీమా చేయించుకున్నారన్నారు. శివలాల్ కుటుంబ సభ్యులకు రూ. 20 లక్షలు, కవిత కుటుంబసభ్యులకు రూ. 10 లక్షల చొప్పున మొత్తం బీమా సొమ్ము చెక్కులు అందజేశా మన్నారు. కార్యక్రమంలో బ్యాంకు అధికా రులు సాయికృష్ణ, సుబ్బారావు, డేవిడ్, సమీర్, కుమార్, స్థానిక బ్యాంకు మేనేజర్ జ్యోత్స్న, ఫీల్డ్ ఆఫీసర్ సంతోష్, క్యాషియర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

బడ్జెట్‌లో సిద్దిపేటకు మొండిచేయి

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

సిద్దిపేట, మార్చి 20: సిద్దిపేటకు చెందిన కాంగ్రెస్ నాయకులకు ప్రజల ప్రయోజనాలు పట్టవని బీఆర్ఎస్ సిద్దిపేట పట్టణ అధ్య క్షుడు కొండం సంపత్‌రెడ్డి, నాయకుడు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి విమర్శించారు. గురువారం సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీఆ ర్ఎస్ నాయకులతో కలిసి వారు మాట్లా డారు. ఉమ్మడి రాష్ట్రంలో సైతం సిద్దిపేట నియోజకవర్గానికి అనేక నిధులు తీసుకు వచ్చి ఎమ్మెల్యే హరీశ్‌రావు అభివృద్ధి చేస్తే కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో సిద్దిపే టకు బడ్జెట్‌లో మొండి చేయి చూపడం బాధాకరమన్నారు. గత ప్రభుత్వంలో ఏని యోజకవర్గం పై కూడా కక్షసాధింపు దాఖ లాలు లేవన్నారు. 90 శాతం పని పూర్తి చేసు కున్న మెడికల్ కాలేజీకి మిగిలిన 10శాతం నిధులు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం కేటా యించకపోతే సిద్దిపేట కాంగ్రెస్ నాయకులు ఏంచేస్తున్నారని ప్రశ్నించారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు అత్తర్ పటేల్, మొహిజ్, ఇర్షాద్ హుస్సేన్, సయ్యద్, అతిక్ అహ్మద్, శ్రీనివాస్‌రెడ్డి, చాంద్ పాషా,రమేశ్ పాల్గొన్నారు.

భూమిలేని కూలీలకు రూ.12 వేలు ఇవ్వాలి

సిద్దిపేట కమాన్, మార్చి 20 : భూమిలేని కూలీలకు రూ.12 వేలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రాళ్లబండి శశిధర్ డిమాండ్ చేశారు. తెలం గాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు కొంగరి వెంకట మావో అధ్యక్షతన సిద్దిపేటలో జరి గింది. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలకు అనుగుణంగా బడ్జెట్ రూపొందించలేద న్నారు. కూలీలకు ఇచ్చిన వాగ్దానాల అమ లుకు బడ్జెట్‌లో కేటాయింపులు లేవని మండి పడ్డారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రవీందర్, జిల్లా సహాయ కార్యదర్శులు శ్రీనివాస్, రవీంద్ర చారి, ఎల్ల స్వామి, నాయకులు సాయిలు, మల్లేశం, బాలకృష్ణ, కనకవ్వ, ఎల్లయ్య, రవీందర్, కనకయ్య, రాజు పాల్గొన్నారు.

యూత్ పార్లమెంట్ ఫెస్టివల్

సిద్దిపేట టౌన్,మార్చి 20 : కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాలు,క్రీడల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో సిద్దిపేట ప్రభు త్వ డిగ్రీ కళాశాలలో వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ ఫెస్టివల్ గురువారం ప్రారంభ మైంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్లన్న సాగర్ డిప్యూటీ ఇంజినీర్ శ్రీనివాస్ రావు హాజరయ్యరు.ఈ సందర్భంగా కళా శాల ప్రిన్సిపాల్ డాక్టర్ సునీత మాట్లాడారు. కార్యక్రమంలో అధ్యాపకుడు శ్రద్ధానందం పాల్గొన్నారు.

పనులు ప్రారంభించాలి

మద్దూరు(ధూళిమిట్ట), మార్చి20: ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణ పను లను వెంటనే ప్రారంభించాలని మద్దూరు ఎంపీడీవో సోమిశెట్టి రామ్మోహన్, హౌసింగ్ పీడీ దామోదర్‌రావు సూచిం చారు. గురువారం ధూళిమిట్ట మండలం లోని కూటిగల్, మద్దూరు మండలంలోని ధర్మారం గ్రామాలను ఎంపీడీవో, హౌసింగ్ పీడీ స్థానిక అధికారులతో కలిసి సందర్శిం చారు. రెండు గ్రామాల్లో ప్రారంభమైన ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. అంతకుముందు మద్దూరు మండలంలోని రేబర్తిలో జరుగుతున్న ఉపాధి పనులను ఎంపీడీవో పరిశీలించి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేశారు. ఎంపీవో వీరరాజు, పంచాయతీ కార్యదర్శులు మాధవ్‌జాదవ్, అశోక్, అనిత, టీపీ వెంకటమ్మ, ఎఫ్ఏ ఐలయ్య పాల్గొన్నారు.

నిరు పేదలకు బియ్యం పంపిణీ

సిద్దిపేట టౌన్,మార్చి 20 : నిరుపేదలకు వాసవి క్లబ్ అండగా ఉంటుందని క్లబ్ అధ్య క్షుడు మురంశెట్టి కుమార్ అన్నారు. వాసవి అన్నపూర్ణ పథకంలో భాగంగా గురువారం పదిమంది నిరుపేదలకు పది కిలోల చొప్పున బియ్యం పంపిణీ చేశారు. క్లబ్ ప్రతినిధులు యాద శ్రీనివాస్, వాసవి, శివ శంకర్, సత్యనారాయణ, రాజేంద్రప్ర సాద్,మహేశ్, రమేశ్, వీరేశం పాల్గొన్నారు.

సిద్దిపేటలో నిరుపేదలకు బియ్యం పంపిణీ చేస్తున్న క్లబ్ సభ్యులు

విద్యార్థులు లక్ష్యంతో చదవాలి

అక్కన్నపేట: సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మనుచౌదరి

కోహెడ: ల్యాబ్‌ను సందర్శిస్తున్న కలెక్టర్ మనుచౌదరి

కలెక్టర్ మనుచౌదరి

అక్కన్నపేట, మార్చి 20: లక్ష్యంతో చదు వుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కలె క్టర్ మనుచౌదరి విద్యార్థులకు సూచించారు. గురువారం మండలంలోని అంతకపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన డిజిటల్ కంప్యూటర్ ల్యాబ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ...జిల్లాలోని కోహెడ, శనిగరం, అంత కపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో సుమారు రూ. 50లక్షలతో డిజిటల్ కంప్యూటర్ ల్యాబ్‌లు ఏర్పాటు చేసేందుకు సహకరించిన తెలంగాణ సోషల్ ఇంపాక్ట్ గ్రూప్ డైరెక్టర్ అర్చనాసురేశ్, సేల్స్ ఫోర్సెస్ సంస్థ ప్రతినిధి కిరణ్మయి, నిర్మాణ్ ఎన్‌జీవో ప్రతినిధి మాధు రీకనకాలకు ఆయన కృతజ్ఞతలు తెలియజే శారు. సామాజిక సేవలో భాగస్వాములు కావడం అభినందనీయమన్నారు. పది పరీ క్షల్లో విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధిం చాలని ఆయన ఆకాంక్షించారు. జిల్లా విద్యా ధికారి శ్రీనివాస్‌రెడ్డి, ఆర్డీవో రామ్మూర్తి, తహ సీల్దార్ అనంతరెడ్డి, ఎంఐఎస్ కోఆర్డినేటర్ రామస్వామి, ఎంఈవో రంగనాయక్, ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో విద్యారంగానికి తీరని అన్యాయం

చేర్యాలలో బడ్జెట్ పేపర్లను దహనం చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

చేర్యాల, మార్చి 20 : కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి తీరని అన్యాయం చేస్తున్న దని, బడ్జెట్‌లో కేవలం 7.51శాతం నిధులు కేటాయించడాన్ని ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ కార్యదర్శి తాడూరి భరత్‌కుమార్ విమర్శిం చారు.గురువారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీ సెంటర్ వద్ద బడ్జెట్ పేప ర్లను విద్యార్థి నాయకులు దహనం చేశారు. అనంతరం భరత్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం కేటాయించిన 7.51శాతం నిధులు విద్యారంగానికి సరిపోవని,వెంటనే నిధులను 30శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో రూ.8300 కోట్లు ఉన్నా తక్కువగా నిధులు కేటాయించడం వల్ల విద్యార్థులకు తీరని నష్టం జరుగుతుంద న్నారు. బడ్జెట్‌ను వెంటనే సరిదిద్ది విద్యారం గానికి అధిక నిధులు కేటాయించి విద్యార్థు లకు న్యాయం చేయాలని కోరారు.కార్యక్ర మంలో నాయకులు సాయి, రమేశ్, రవి, శేఖర్ పాల్గొన్నారు.

మందకృష్ణ మాదిగ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం

వెంకట్రావుపేటలో మందకృష్ణ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

తొగుట, మార్చి 20: మందకృష్ణ మాదిగ 30 ఏండ్ల పోరాటం వల్లనే కుల గణన బిల్లు అసెంబ్లీలో చట్టబద్ధత కల్పించారని మండ లంలోని వెంకట్రావుపేట ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. గురువారం గ్రామం లోని అంజేద్కర్ చౌరస్తా వద్ద మంద కృష్ణ మాదిగ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. పటా కులు కాల్చి ఒకరినొకరు స్వీట్లు తినిపించు కొని సంబురాలు చేసుకున్నారు. కార్యక్ర మంలో ఈదుగళ్ల స్వామి,పులిగారి నరసిం హులు, భాస్కర్,గణేశ్, కరుణాకర్, శ్రీని వాస్, జంగపల్లి ఆంజనేయులు, స్వామి, శ్రీకాంత్, అనిల్,స్వామి, చింటు,కుమార్, నాగరాజ్,స్వామి పాల్గొన్నారు.

ధూళిమిట్టలో

మద్దూరు(ధూళిమిట్ట), మార్చి20: ధూళి మిట్ట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ మండల ఇన్ చార్జి సుందరగిరి భాస్కర్ ఆధ్వర్యంలో గురు వారం మంద కృష్ణమాదిగ చిత్రపటానికి క్షీరా భిషేకం చేశారు. ఎమ్మార్పీఎస్ నాయకులు కనకస్వామి, బాలకృష్ణ, ఎల్లయ్య, లింగం, చందర్, సుధాకర్, శ్రీనివాస్, కనకయ్య, సురేశ్, సుధాకర్ పాల్గొన్నారు.

వార్డును పరిశీలించిన కమిషనర్

దుబ్బాక,మార్చి20: దుబ్బాక మున్సిపల్ పరిధిలోని దుంపలపల్లి వార్డుని గురువారం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి పరిశీలిం చారు. తాగునీటి సరఫరా , పారిశుధ్య నిర్వా హణను తెలుసుకున్నారు. ఇంటి పన్ను సకా లంలో చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహ కరించాలని ప్రజలకు ఆయన సూచించారు. మున్సిపల్ కార్యాలయంలో రెవెన్యూ మేళా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

బీరప్ప ఆలయంలో చోరీ

మద్దూరు(ధూళిమిట్ట), మార్చి 20: మద్దూరు మండలం రేబర్తి గ్రామంలోని బీరప్ప ఆలయంలో మంగళవారం రాత్రి చోరీ జరిగిన విషయం ఆలస్యంగా వెలుగు లోకి వచ్చింది. దొంగలు ఆలయంలోకి ప్రవే శించి ఆలయ హుండీని పగులగొట్టి అందు లోని సుమారు రూ. 20వేల నగదు ఎత్తుకె ళ్లినట్లు తెలిసింది. దీంతో గ్రామంలోని కురుమ సంఘం పెద్దలు గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

టెన్త్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు

మద్దూరు(ధూళిమిట్ట), మార్చి20: నేటి నుంచి జరగనున్న పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు మద్దూరు తహసీ ల్దార్ ఏజీ రహీం తెలిపారు.గురువారం మద్దూరు మోడల్ స్కూల్‌లోని పరీక్షా కేంద్రాన్ని ఎంఈవో వరదరాజుతో కలిసి ఆయన సందర్శించారు. పరీక్షా కేంద్రంలోని ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడల్ స్కూల్‌లోని పరీక్షా కేంద్రంలో 205 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. విద్యా ర్థులు ఒత్తిడికిలోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు.

దాతలు ముందుకు రావడం అభినందనీయం

నర్మెటలో ప్రహరీకి భూమి పూజ చేస్తున్న నాయకులు, గ్రామస్తులు

నంగునూరు, మార్చి 20 : పాఠశాల అభి వృద్ధి కోసం దాతలు ముందుకు రావడం అభినందనీయమని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. గురువారం మండ లంలోని నర్మెట ప్రాథమిక పాఠశాలలో ప్రహరీ నిర్మాణం కోసం ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ.. గ్రామానికి చెందిన దాత రాళ్లబండి రమణాచారి అందించిన రూ.3 లక్షలతో పాఠ శాల అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఈ నిధులతో ప్రహరీ నిర్మాణంతో పాటు గేటు, కిచెన్ షెడ్ మరమ్మతులు చేస్తామ న్నారు. పాఠశాల అభివృద్ధికి సహకరించిన దాత రాళ్లబండి రమణాచారిని పాఠశాల తర పున ఎంఈవో దేశిరెడ్డి సన్మానించారు. కార్య క్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ స్తులు పాల్గొన్నారు.

హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు

దుబ్బాకలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గుండెల్లి ఎల్లారెడ్డి

సిద్దిపేట: విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

గజ్వేల్, మార్చి 20: ప్రభుత్వం అక్ర మంగా బనాయించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీశ్‌రావుకు క్లీన్‌చిట్ ఇచ్చి హైకో ర్టు కేసు కొట్టివేయడం ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని ఏఎంసీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. నిరంతరం ప్రజాసేవలో ఉండి అటు తెలంగాణ ఉద్యమంలో ఇ టు ప్రజల సంక్షేమం కోసం ప ని చేసిన హరీశ్ రావుపై కేసులుపెట్టి నియంత్రించాలనుకో వడం ప్రభుత్వ మూర్ఖత్వమే అని ఈ తీర్పు తేటతెల్లమైందన్నారు. 15 నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల మీద ప్రజల పక్షాన నిలబడి అలుపెరగని పోరాటం చేస్తున్న ఆయన గొంతు నొక్కాలని చూస్తున్న ప్రభుత్వానికి చెంపపెట్టు అన్నారు. రాజకీయ దురుద్దేశంతోనే కేసు పెట్టారని గ్రహించి కోర్టు కేసునుకొట్టివేయడం న్యాయవ్యవస్థ మీద నమ్మకాన్ని కలిగించిందన్నారు.

దుబ్బాకలో..

దుబ్బాక,మార్చి 20: ప్రభుత్వం అనుస రిస్తున్న కక్షపూరిత పాలనకు న్యాయవ్యవస్థ ఇచ్చిన తీర్పు ఒక చెంపపెట్టులాంటిదని బీఆ ర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్లారెడ్డి అన్నా రు. దుబ్బాకలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన బీఆర్ఎస్ నాయకు లతో కలిసి మాట్లాడారు. ప్రజాపాలనపై నిల దీస్తున్న మాజీమంత్రి తన్నీరు హరీశ్‌రావును మానసికంగా ఇబ్బందులకు గురిచేసేందుకే సీఎం రేవంత్‌రెడ్డి అక్రమ కేసులు పెడుతున్నా రని విమర్శించారు. హరీశ్‌రావుపై ప్రభుత్వం పెట్టిన ఫోన్ ట్యాపింగ్ కేసును హైకోర్టులో కొట్టివేసినందుకు హర్షం వ్యక్తం చేశారు. నాయకులు స్వామి, శ్రీనివాస్, కృష్ణ, ప్రభా కర్,రాజు, కృష్ణంరాజు పాల్గొన్నారు.

హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

సిద్దిపేట,మార్చి 20: పంజాగుట్ట పీఎ స్‌లో మాజీ మంత్రి హరీశ్‌రావుపై నమోదైన కేసును హైకోర్టు కొట్టి వేస్తూ తీర్పు ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నామని బీఆర్ఎస్ నాయకుడు మచ్చ వేణుగోపాల్ రెడ్డి అన్నారు. గురువా రం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సంపత్‌రెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. సిద్దిపేటకు చెందిన కాంగ్రెస్ నాయకుడు చక్రధర్‌గౌడ్ ఒక నేర చరిత్ర కలి గిన వ్యక్తి హరీశ్‌రావు పై మోపిన తప్పుడు కేసును కొట్టివేయడం మచ్చలేని మనిషి అని మరోసారి నిరూపితమైందన్నారు. బీఆర్ఎస్ నాయకులు అత్తర్ పటేల్, ఇర్షాద్ హుస్సేన్, మొహిజ్,సయ్యద్, అతిక్, రమేశ్, చాంద్ పాషా, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

పీపీ ఆత్మరాములుకు సన్మానం

సిద్దిపేట టౌన్,మార్చి 20 : సిద్దిపేట కోర్టు అదనపు పీపీగా నియమితులైన సాదుల ఆత్మ రాములును జిల్లా పద్మశాలి న్యాయవా దులు,పద్మశాలి సమాజం నేతలు గురువారం సత్కరించారు.కార్యక్రమంలో న్యాయవా దులు సాయిబాబా,శివాజీగణేశ్, శ్రీశైలం, పురుషోత్తం, బాల్‌రాజ్, సమాజం అధ్యక్షుడు కాముని రాజేశం, సుధాకర్ పాల్గొన్నారు.

నిధులు కేటాయించాలి

దుబ్బాక, మార్చి20: గొల్ల, కురుమల సంఘాలకు నిధులు కేటాయించాలని మం డల గొల్ల, కురుమల సంఘం అధ్యక్షుడు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. గురువారం దుబ్బాక పెద్దమ్మ ఆలయంలో గొల్లకురుమల సంఘం నాయకులు సమావేశమయ్యారు. తిరుపతి, ఎల్లం, శ్రీనివాస్ , బాలకిషన్, ఎల్లం, పరశురాములు పాల్గొన్నారు.

ఇంటి గోడ వివాదం..వ్యక్తి ఆత్మహత్యాయత్నం

కొండపాక (కుకునూర్‌పల్లి) 20 : ఇంటి గోడ వివాదంలో ఓ వ్యక్తి పురు గుల మందు తాగి ఆత్మహత్యాయ త్నం చేసుకున్నాడు. స్థానికులు తెలి పిన వివరాల ప్రకారం... కుకునూర్ పల్లికి చెందిన ఇండ్ల శ్రీశైలం తన ఇం టి ప్రహరీని చర్చికి తగిలేలా నిర్మించా డని చర్చి నిర్వాహకు లు కుకునూర్ పల్లి పోలీసులకు ఫిర్యా దు చేశారు. ఇదే విషయమై కుకునూర్‌పల్లి పోలీ సులు ప్రహరీ సక్రమంగా నిర్మించు కోవాలని సదరు వ్యక్తికి సూచించిన ప్పటికీ శ్రీశైలం గోడ నిర్మాణాన్ని తొలిగించకపోవడంతో కు